క్లుప్తంగా

నేడు విద్యుత్ సరఫరాలో అంతరాయం

బోయినపల్లి: మండలంలోని మల్కాపూర్ 33/11 కేవీ సబ్‌స్టేషన్‌లో మరమ్మతుల కారణంగా పలుగ్రామాల్లో విద్యుత్ సరఫరాలో అంతరాయం ఉంటుందని సెస్ ఏఈ జి. ప్రశాంత్ ఒక ప్రకటనలో తెలిపారు. సబ్‌స్టేషన్ పరి.దిలోని తడగొండ, మల్కాపూర్, అనంతపల్లి, కొడిమ్యాల మండలం నల్లగొండ, తిప్పాయిపల్లి గ్రామాల్లో గురువారం ఉదయం 10 గంటల నుంచి మధ్యాహ్నం 12 గంటల వరకు విద్యుత్ సరఫరాలో అంతరాయం కలుగుతుందని ఆయన పేర్కొన్నారు.

ముగిసిన విగ్రహ ప్రతిష్ఠాపన వేడుకలు


ఆలయంలో మొక్కులు చెల్లించుకుంటున్న నాయకులు

ఎల్లారెడ్డిపేట: మండలంలోని రాచర్లగొల్లపల్లి దుర్గమ్మ ఆలయంలో బుధవారం విగ్రహ ప్రతిష్ఠ వేడుకలు ముగిశాయి. ఉదయం వేద పండితులు ఆలయంలో ప్రత్యేక పూజలు నిర్వహించారు. అమ్మవారికి నైవేద్యం సమర్పించి మొక్కులు చెల్లించుకున్నారు. వారం రోజుల తర్వాత వేడుకలు ముగియగా చివరిరోజు బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షుడు దొమ్మాటి నర్సయ్య, మండల అధ్యక్షుడు సద్ది లక్ష్మారెడ్డి, నాయకులు గౌస్, కొండపురం శ్రీనివాస్ రెడ్డి, రాంరెడ్డి, రాజేందర్ అమ్మవారికి మొక్కులు చెల్లించుకున్నారు. నాయకులకు వేదపండితులు రాచర్ల రఘురామశర్మ తీర్థప్రసాదాలు అందించారు. కార్యక్రమంలో అందే బాలయ్య, ఎల్లయ్య, మహిళలు, తదితరులు పాల్గొన్నారు.

కాంగ్రెస్‌లో చేరిక


పార్టీలోకి ఆహ్వానిస్తున్న కేకే మహేందర్ రెడ్డి

సిరిసిల్లటౌన్: బీఆర్ఎస్‌కు చెందిన కౌన్సిలర్ జాగీరు శైలు బుధవారం కాంగ్రెస్‌లో చేరారు. పార్టీ నియోజకవర్గ ఇన్‌చార్జి కేకే మహేందర్‌రెడ్డి కండువాకప్పి పార్టీలోకి ఆహ్వానించారు. ఆమె భర్త, అర్బన్‌బ్యాంకు డైరెక్టర్ నేరెళ్ల శ్రీకాంత్‌గౌడ్ కూడా పార్టీలో చేరగా దంపతులను కేకే ఆహ్వానించారు. కార్యక్రమంలో పట్టణ కాంగ్రెస్ అధ్యక్షుడు చొప్పదండి ప్రకాశ్, ప్రధాన కార్యదర్శి వైద్య శివప్రసాద్, మాజీ కౌన్సిలర్ భీమారం శ్రీనివాస్, కాసర్ల రాజు తదితరులు పాల్గొన్నారు.

రాష్ట్రస్థాయి పోటీల్లో రాణించిన విద్యార్థిని


ప్రణవిని అభినందిస్తున్న హెచ్‌ఎం, ఉపాధ్యాయులు

ఎల్లారెడ్డిపేట(సిరిసిల్ల): ఎల్లారెడ్డిపేట మండలం నారాయణపూర్‌లోని జెడ్పీ ఉన్నత పాఠశాలలో ఎనిమిదో తరగతి చదువుతున్న గరిపెల్లి ప్రణవి అనే విద్యార్థిని రిజర్వ్ బ్యాంక్ ఆఫ్ ఇండియా ఫైనాన్షియల్ లిటరసీ వారోత్సవాల్లో భాగంగా నిర్వహించిన (వ్యాసరచన, పోస్టర్, స్లోగన్) స్లోగన్ పోటీలలో రాష్ట్రస్థాయిలో ప్రథమ స్థానంలో నిలిచింది. రాష్ట్రస్థాయిలో ప్రథమ స్థానంలో రాణించిన ప్రణవికి రూ.2వేల నగదు బహుమతి అందజేశారు. గతంలోనూ ఇదే పాఠశాల విద్యార్థులు వ్యాసరచన పోటీల్లో ప్రథమ రాణించి రూ.36వేల నగదు బహుమతి పొందారు. పాఠశాల హెచ్‌ఎం చంద్రశేఖర్ మాట్లాడుతూ స్కూల్ విద్యార్థులు రాష్ట్రస్థాయిలో ప్రతిభ కనబర్చి రాణించడం అభినందనీయమన్నారు. రాష్ట్రస్థాయిలో నగదు బహుమతి సాధించిన ప్రణవితోపాటు గైడ్ టీచర్ లింగాల రాజును అభినందించారు.

ఎన్నికల నియమావళి పాటించాలి



చందుర్తి: మండలకేంద్రంలోని బస్టాండ్‌లో చందుర్తి ఎస్సై శ్రీకాంత్ ఆధ్వర్యంలో బుధవారం రాత్రి వాహనాల తనిఖీ చేశారు. కార్లు, ఆటోలు, ద్విచక్రవాహనాలను క్షుణ్ణంగా పరిశీలించారు. ఈ సందర్భంగా ఎస్సై మాట్లాడుతూ ఎన్నికల కోడ్ అమల్లో ఉన్నందున ప్రజలు నగదును రూ.50 వేలలోపే తీసుకెళ్లాలని సూచించారు. ప్రతి ఒక్కరూ ఎన్నికల నియమావళి పాటించాలన్నారు. అంతకన్న ఎక్కువగా నగదు తీసుకెళ్తే సీజ్ చేస్తామన్నారు.

బోయినపల్లి(చొప్పదండి): కరీంనగర్ – సిరిసిల్ల ప్రధాన రహదారిలో మండలంలోని కొదురుపాక పరిసరాల్లో ఏర్పాటు చేసిన చెక్‌పోస్టు వద్ద పోలీసులు వాహన తనిఖీలు ముమ్మరం చేశారు. అధికారుల ఆదేశాల మే రకు వాహనాలను పూర్తిస్థాయిలో తనిఖీలు నిర్వహించాకే వదిలిపెడుతున్నట్లు సిబ్బంది పేర్కొన్నారు.

ఒంటికి రెంటికీ బయటకే..

- వేములవాడ మండల పరిషత్‌లో మరుగుదొడ్లు, మూత్రశాలలు కరువు
- నిత్యం వందలాది మంది కార్యాలయాలకు రాక
- ఇబ్బంది పడుతున్న ప్రజలు
- నిర్మించాలని విజ్ఞప్తి


వేములవాడ మండల పరిషత్ కార్యాలయం

వేములవాడఅర్బన్: వేములవాడ మండల పరిషత్ కార్యాలయ కాంపౌండ్ ఆవరణలో రెండు మండలాల ప్రభుత్వ కార్యాలయాలు కొనసాగుతున్నాయి. వేములవాడ అర్బన్, వేములవాడ రూరల్ మండల గ్రామీణ ప్రాంతాల ప్రజలు నిత్యం వివిధ పనుల నిమిత్తం కార్యాలయాలకు వస్తుంటారు. కానీ ఇక్కడ మరుగుదొడ్లు, మూత్రశాలలు లేకపోవడంతో వారు ఇబ్బందులు పడుతున్నారు. అత్యవసర పరిస్థితిలో మూత్రశాలలు, మరుగుదొడ్ల కోసం బయటకు వెళ్లాల్సిన పరిస్థితి. కొన్ని ప్రభుత్వ కార్యాలయాల్లో అధికారులకు సైతం మూత్రశాలలు, మరుగుదొడ్లు లేవు. ఇప్పటికైనా మండల పరిషత్ కాంపౌండ్ ఆవరణలో మూత్రశాలలు, మరుగుదొడ్లు నిర్మించాలని పలువురు కోరుతున్నారు.

ఏడెకరాల విస్తీర్ణంలో..

వేములవాడ మండల పరిషత్ కార్యాలయం ఆవరణలో సుమారు ఏడెకరాల 12 గుంటల స్థలంలో ప్రభుత్వ కార్యాలయాలు ఏర్పాటు చేశారు. అందులో రోడ్లుకు షెట్టర్లు, సినారె కళామందిర్, వేములవాడ అర్బన్ మండల పరిషత్ కార్యాలయం, వేములవాడ తహసీల్దార్ కార్యాలయం, ఆర్అండ్‌బీ, ఎస్టీవో కార్యాలయం, మండల పశువైద్యాశాల, వేములవాడ రూరల్ మండల పరిషత్, మండల వ్యవసాయ అధికారి కార్యాలయం, భవిత కేంద్రం, మండల విద్యా వనరుల కేంద్రం, అటవీశాఖ అధికారి, మండల ఐకేపీ కార్యాలయం, మండల ఆర్‌డబ్ల్యూఎస్ కార్యాలయం, ఐసీడీఎస్ నూతన భవనాలున్నాయి. ఇటీవల గ్రంథాలయం, కేడీసీసీ బ్యాంక్ నూతన భవనంతోపాటు పార్క్ నిర్మాణ పనులు జరుగుతున్నాయి. ఉదయం, సాయంత్రం పట్టణ ప్రజలు వాకింగ్ చేస్తుంటారు. అందులోనే ఓపెన్ జిమ్ కూడా కూడా ఏర్పాటు చేశారు.

చేతులు శుభ్రం చేసుకునేందుకు సైతం..

మండల పశువైద్యాధికారి, మండల వ్యవసాయ అధికారి కార్యాలయం, మండల భవిత కేంద్రంలో టాయిలెట్స్, మరుగుదొడ్లు లేవు. దీంతో కార్యాలయంలో విధులు నిర్వహించే అధికారులకు ఇబ్బంది తప్పడం లేదు. కనీసం చేతులు, శుభ్రం చేసుకునేందుకు కూడా నీటి వసతి లేకపోవడంతో పక్క కార్యాలయాల నుంచి నీరు తీసుకువస్తున్నారని అధికారులు చెబుతున్నారు. వేములవాడ అర్బన్, వేములవాడ రూరల్ మండలం గ్రామీణ ప్రాంతాల ప్రజలు నిత్యం పనుల మీద ప్రభుత్వ కార్యాలయాలకు వస్తుంటారు. అత్యవసర సమయంలో పట్టణం దాటి వెళ్లాల్సి వస్తోందని వాపోతున్నారు. ఇప్పటికైనా ప్రభుత్వ కార్యాలయాల్లో మరుగుదొడ్లు, మూత్రశాలలు నిర్మించాలని వారు కోరుతున్నారు.

మూత్రశాలలు లేవు



వేములవాడ మండల పరిషత్ కార్యాలయం, తహసీల్దార్ కార్యాలయానికి వివిధ పనుల నిమిత్తం వెళ్తుంటాం. అత్యవసర పరిస్థితిలో వెళ్లేందుకు మూత్రశాలలు, మరుగుదొడ్లు లేవు. అత్యవసర సమయంలో బయటకు వెళ్లాల్సి వస్తోంది.

– జింక శేఖర్, సంకెపల్లి

చాలాసార్లు విన్నవించాం



మండల పరిషత్ కాంప్లెక్స్ ఆవరణలో వెంటనే మూత్రశాలలు, మరుగుదొడ్లు నిర్మించాలి. దూరప్రాంతాల నుంచి వివిధ పనుల కోసం వచ్చే ప్రజలు చాలా ఇబ్బంది పడుతున్నారు. గతంలో చాలాసార్లు అధికారులకు విన్నవించాం.

– సోమినేని బాలు, నూకలమర్రి

సైబర్ నేరాలపై అప్రమత్తంగా ఉండాలి

- సీఐ శ్రీనివాస్‌గౌడ్


మాట్లాడుతున్న సీఐ శ్రీనివాస్ గౌడ్

ఎల్లారెడ్డిపేట(సిరిసిల్ల): సైబర్ నేరాలపై ప్రజలు అప్రమత్తంగా ఉండాలని, గ్రామాల్లో అపరిచిత వ్యక్తులు సంచరిస్తే పోలీసులకు సమాచారం అందించాలని సీఐ శ్రీనివాస్‌గౌడ్ అన్నారు. మండలంలోని బండలింగంపల్లిలో బుధవారం రాత్రి పోలీస్ కమ్యూనిటీ సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. సామాజిక మాధ్యమాల్లో అనుచిత వాఖ్యలు చేస్తే చర్యలు తీసుకుంటామన్నారు. యువత గంజాయి, గుడుంబా, జూదం లాంటి వ్యసనాలకు దూరంగా ఉండాలన్నారు. మత్తు పదార్థాలు విక్రయించే వారి గురించి తమకు సమాచారం అందించాలన్నారు. ఎన్నికల నిబంధనలను ప్రతి ఒక్కరూ పాటించాలన్నారు. సభలు, సమావేశాలకు పోలీసుల అనుమతులు తీసుకోవాలని సూచించారు. రూ.50వేల కంటే ఎక్కువ నగదు తీసుకెళ్తే సీజ్ చేస్తామన్నారు. ఎన్నికలు నిర్వహణకు సహకరించాలని కోరారు. ఎస్సై రమాకాంత్, పోలీస్ సిబ్బంది పాల్గొన్నారు.

ముగ్గురిపై డ్రంకెన్ డ్రైవ్ కేసు

ఎల్లారెడ్డిపేట(సిరిసిల్ల): మండలంలోని రాచర్లగొల్లపల్లి శివారులో పోలీసులు బుధవారం రాత్రి వాహన తనిఖీలు నిర్వహించారు. మద్యం తాగి వాహనాలు నడుపుతున్న ముగ్గురిపై డ్రంకెన్ డ్రైవ్ కేసు నమోదు చేశారు. ఎస్సై రమాకాంత్ మాట్లాడుతూ.. వాహనదారులు మద్యంతాగి వాహనాలు నడిపితే జైలుకు వెళ్లడం ఖాయమన్నారు. మైనర్లకు వాహనాలు ఇచ్చే తల్లిదండ్రులపై కేసులు నమోదు చేస్తామని హెచ్చరించారు. వాహనదారులు రోడ్డు భద్రతా నియమాలు పాటించాలని సూచించారు. తనిఖీల్లో ఏఎస్సై కిషన్‌రావు, హెడ్ కానిస్టేబుల్ రవీందర్‌రెడ్డి, సిబ్బంది పాల్గొన్నారు.

వృథాగా నల్లా నీరు



వేములవాడ: నల్లానీరు వృథా చేయకండి.. అంటూ నిత్యం ప్రచారం చేస్తున్న పాలకవర్గ సభ్యులు తమ ఇళ్ల ముందే వృథాగా పోతున్నా పట్టించుకోవడం లేదు. వేములవాడ పట్టణంలోని సుబ్రమణ్యంనగర్‌లో మున్సిపల్ చైర్‌పర్సన్ రామతీర్థపు మాధవి, కౌన్సిలర్ రామతీర్థపు కృష్ణవేణ టి పక్కనే ఇలా గంటల తరబడి నల్లానీరు వృథాగా పోతున్నా పట్టించుకోవడం లేదన్న ఆరోపణలున్నాయి. ఇప్పటికైనా నీటిని పొదుపుగా వాడుకోవాల్సిన అవసరం ఉందని పలువురు వాపోతున్నారు.

చి‘వరి’ అస్త్రంగా..



చందుర్తి: మరో పదిరోజుల వరకు నీరందిస్తే పంట ఎండిపోకుండా చేతికొస్తుందన్న ఆశతో రైతులు చివరి అస్త్రంగా ట్యాంకర్ ద్వారా నీరందిస్తున్నారు. మండలకేంద్రానికి చెందిన పత్తిపాక వెంకటేశం తన కున్న ఎనిమిదెకరాల్లో వరి సాగుచేశాడు. బావి, రెండు బోరు బావులు ఉన్నాయన్న ధీమాతో వరి సాగుచేశాడు. పంట చేతికివచ్చే సమయంలో భూగర్భ జలాలు అడుగంటి మూడున్నర ఎకరాల పొలం ఎండుతోంది. దీంతో చేసేదేమీ లేక ట్యాంకర్లను కిరాయికి తీసుకొచ్చి రెండు ట్రాక్టర్లతో రోజూ ఇలా పది ట్రిప్పుల చొప్పున నీరందిస్తున్నాడు.

వారసంత.. సమస్యల చింత

- గ్రామాల్లో సాగుతున్న వారసంతలు
- కనీస వసతులు కరువు
- ఇబ్బందులు పడుతున్న వ్యాపారులు, ప్రజలు


కోనరావుపేటలో రహదారిపైనే కొనసాగుతున్న వారసంత

కోనరావుపేట: గతంలో ఇంట్లోకి అవసరమైన కూరగాయలు, ఇతర సామగ్రి కొనాలంటే సమీప పట్టణాలైన సిరిసిల్ల, వేములవాడకు వెళ్లాల్సి వచ్చేది. ప్రస్తుతం గ్రామాల్లోనే వారసంతలు నిర్వహిస్తుండటంతో మహిళలు, ప్రజలకు ఇబ్బందులు తప్పాయి. కానీ ఈ వారసంతల్లో వసతులు లేకపోవడంతో ఇబ్బందులు పడుతున్నారు.

వారసంతలపై ఆసక్తి

ప్రస్తుతం అన్ని గ్రామాల్లో వారసంతలు కొనసాగుతున్నాయి. వారంలో ఒకరోజు గ్రామంలోని ప్రధాన కూడలిలో అంగడి జరుగుతుంది. అన్ని రకాల కూరగాయలతో పాటు ఇంట్లోకి అవసరమైన ప్రతీ సామగ్రి ఈ అంగడిలో దొరుకుతున్నాయి. మండలంలోని గ్రామాల్లో కొనసాగుతున్న వారసంతలపై గ్రామీణుల్లో ఆసక్తి పెరుగుతోంది.


అందుబాటులోకి మార్కెట్లు

గ్రామంలో జరుగుతున్న అంగడిలు, సూపర్‌మార్కెట్లను తలపిస్తున్నాయి. పట్టణాల్లోని సూపర్ మార్కెట్లకు వెళ్లకుండా అన్ని వస్తువులు, సామగ్రి అందుబాటులోకి వస్తున్నాయి. దీంతో గ్రామీణ ప్రాంతాల్లోని ప్రజలు వీటిపైనే ఆధారపడుతున్నారు.

కనీస వసతులు కరువు

గ్రామాల్లో వారం వారం నిర్వహిస్తున్న సంతలో కనీస వసతులు కరువయ్యాయి. గ్రామాల్లో రహదారులపైనే సంతలు నిర్వహిస్తుండడంతో వాహనాల రాకపోకలకు అంతరాయం ఏర్పడుతోంది. అలాగే సంతలో మరుగుదొడ్లు, టాయిలెట్లు, నీటి వసతి తదితర సౌకర్యాలు లేకపోవడంతో ఇబ్బంది పడుతున్నారు. సంతకు వచ్చే మహిళలు, విక్రయదారులు, ఇతరులు అవస్థలు పడుతున్నారు. మండలంలో ఆదివారం- నిజామాబాద్, సోమవారం మామిడిపల్లి, మల్కపేట, మంగళవారం వట్టిమల్ల, కొలనూర్, బుధవారం బావుసాయిపేట, మర్తనపేట, కనగర్తి, గురువారం కోనరావుపేట, శుక్రవారం ధర్మారం, నిమ్మపల్లి, శనివారం కనగర్తి, మరిమడ్ల గ్రామాల్లో వారసంత నిర్వహిస్తున్నారు.


ప్రత్యేక స్థలం ఏర్పాటు చేయాలి



గ్రామాల్లో నిర్వహిస్తున్న సంతలు రోడ్లపైనే ఏర్పాటు చేయడంతో ట్రాఫిక్‌తో ఇబ్బంది పడుతున్నాం. వారానికోసారి జరుగుతుండడంతో ప్రజలు పెద్దసంఖ్యలో కూరగాయలు కొనుగోలు చేసేందుకు వస్తుంటారు. వాహనాల రాకపోకలతో ప్రజలు, విక్రయదారులు అవస్థలు పడుతున్నారు.

–అనుముల తిరుపతి, విక్రయదారుడు, నిమ్మపల్లి


అన్ని గ్రామాల్లో రోడ్లపైనే



దాదాపు అన్ని గ్రామాల్లో ప్రధాన రహదారులు, బస్టాండ్ ప్రాంతాల్లోనే వారసంతలు నిర్వహిస్తున్నారు. తాగునీరు, టాయిలెరితర వసతులు లేకపోవడంతో ఇక్కట్లు ఎదుర్కోవాల్సి వస్తోంది. వర్షం పడితే కూరగాయలు, సామగ్రి మొత్తం తడిసిపోయి ఇబ్బంది తలెత్తుతోంది.

– జంగిటి రాజయ్య, మల్కపేట

ఉపాధిహామీలో నిర్మించుకోవచ్చు



గ్రామాల్లో వారసంతలు ఉపాధిహామీ పథకంలో నిర్మించుకోవచ్చు. కనీసం 4, 5 గుంటల స్థలం కావాలి. ఉపాధి హామీలో రూ.12 లక్షలు ఇస్తాం. గ్రామపంచాయతీ వాటా రూ.5లక్షలు, మొత్తం రూ.17 లక్షలతో వారసంతలు కట్టుకోవచ్చు. టాయిలెట్లు, అన్ని వసతులు కల్పించవచ్చు.

– మంచికట్ల శ్రీనివాస్, ఏపీవో, కోనరావుపేట

కష్టార్జితం.. వర్షార్పణం


గంభీరావుపేటలో వడగళ్ల వర్షానికి దెబ్బతిన్న వరిపంట

- వరి, మామిడి, కూరగాయల పంటలకు తీవ్ర నష్టం
- కన్నీరు మిగిల్చిన అకాల వర్షం
- ఆవేదన వ్యక్తంచేస్తున్న రైతులు

గంభీరావుపేట(సిరిసిల్ల): అకాలవర్షం రైతులను ఆగం చేసింది. ఆరుగాలం కష్టపడి పండించిన పంట చేతికివచ్చే సమయంలో ఈదురుగాలులు, వడగళ్ల వర్షానికి దెబ్బతింది. అటు కూరగాయలు, మామిడి, జామ తోటలకు తీవ్ర నష్టం వాటిల్లింది. పొట్టదశలో ఉన్న, కోతకు వచ్చిన వరిపొలాలు పూర్తిగా దెబ్బతిన్నాయి. పంటల సాగుకు చేసిన అప్పులు తీరకపోవడంతో కుటుంబ పోషణ కూడా భారంగా మారనుందని రైతులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. మండలకేంద్రంతో పాటు దమ్మన్నపేట, నాగంపేట, పొన్నాలపల్లె, మల్లారెడ్డిపేటతోపాటు పలు గ్రామాల్లో వడగళ్లవానతో వందలాది ఎకరాల్లో పంటలకు నష్టం జరిగింది.

మబ్బులతో గుబులు..

మబ్బులతో అన్నదాతలు గుబులు చెందుతున్నారు. అకాలవర్షం పది రోజులుగా రైతులకు కంటిమీద కునుకులేకుండా పోయింది. మళ్లీ ఎప్పుడు వర్షం పడుతుందోనని ఆందోళన చెందుతున్నారు. కొద్దిరోజుల్లో పంటలు చేతికందుతుండగా గాలి బీభత్సం ఎలాంటి నష్టాన్ని మిగుల్చుతుందోనని రైతులు ఆందోళన చెందుతున్నారు.


పొన్నాలపల్లెలో దెబ్బతిన్న కూరగాయల తోట

ఘనంగా పెద్దమ్మ-పెద్దిరాజుల కల్యాణం


మామిడిపల్లిలో పూజలు నిర్వహిస్తున్న ఆది శ్రీనివాస్, నాయకులు

కోనరావుపేట: మండలంలోని మామిడిపల్లిలో బుధవారం పెద్దమ్మ పెద్దిరాజుల కల్యాణ వేడుక ఘనంగా నిర్వహించారు. కార్యక్రమానికి ప్రభుత్వ విప్, ఎమ్మెల్యే ఆది శ్రీనివాస్ హాజరై ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఈ సందర్భంగా ముదిరాజ్ సంఘం ఆధ్వర్యంలో ఆయనను ఘనంగా సన్మానించారు. కార్యక్రమంలో కాంగ్రెస్ అధ్యక్షుడు ఫిరోజ్ పాషా, కిసాన్‌సెల్ అధ్యక్షుడు కేతిరెడ్డి జగన్మోహన్ రెడ్డి, జిల్లా నాయకులు నంద్యాడపు సాగర్, దేవరాజు, చొక్కాల రాము, తదితరులు పాల్గొన్నారు.

కాంగ్రెస్‌లో చేరిక

వేములవాడ : కోనరావుపేట మండలం వెంకట్రావుపేట బీఆర్ఎస్ మాజీ గ్రామశాఖ అధ్యక్షుడు మంతెన మల్లేశం, బీఆర్ఎస్ సీనియర్ నాయకులు మంతెన పెద్ద మల్లేశం, వీడీసీ చైర్మన్ రామస్వామి, రాజేశం, శంకర్, రవీందర్, దేవయ్యలు బుధవారం వేములవాడ పట్టణంలో ప్రభుత్వవిప్ ఆది శ్రీనివాస్ సమక్షంలో కాంగ్రెస్ పార్టీలో చేరారు. వారందరికీ పార్టీ కండువా కప్పి పార్టీలోకి ఆహ్వానించారు. ఈ సందర్భంగా మాట్లాడుతు రాష్ట్రంలో కేవలం కాంగ్రెస్‌తోఅభివృద్ధి పేద ప్రజలకు న్యాయం జరుగుతుందన్నారు. రానున్న పార్లమెంట్ ఎన్నికల్లో పార్టీ గెలుపే లక్ష్యంగా పనిచేస్తామన్నారు. నాయకులు పాష, సత్యం ఉన్నారు.

పరామర్శ

వేములవాడరూరల్: మండలంలోని హన్మాజీపేటలో ఇటీవల అనారోగ్యంతో జంకె రామ లచ్చవ్వ మృతిచెందింది. బాధిత కుటుంబ సభ్యులను ప్రభుత్వ విప్ ఆది శ్రీనివాస్ పరామర్శించా రు. ఆయన వెంట కాంగ్రెస్ మండల అధ్యక్షుడు వ కుశాభరణం శ్రీనివాస్, నాయకులు ఉన్నారు. బీ ఆర్ఎస్ సీనియర్ నేత ఏనుగు మనోహర్‌రెడ్డి వారి కుటుంబ సభ్యులను పరామర్శించి సంతాపం తెలిపారు. నాయకులు ఏశ తిరుపతి తదితరున్నారు.

పోషకాహారంతో సంపూర్ణ ఆరోగ్యం

కోనరావుపేట: పోషకాహారంతోనే సంపూర్ణ ఆరోగ్యం లభిస్తుందని ఐసీడీఎస్ సూపర్‌వైజర్ గంగలక్ష్మి అన్నారు. మండలంలోని జై సేవాలాల్ రెడ్డితండా (వట్టిమల్ల) అంగన్‌వాడీ కేంద్రంలో బుధవారం పోషణ్ అభియాన్ కార్యక్రమం నిర్వహించారు. కార్యక్రమంలో ప్రీస్కూల్ పిల్లలకు అన్నప్రాసన, అక్షరాభ్యాసం చేయించారు. చిన్నారులకు హ్యాండ్ వాష్ గురించి అవగాహన కల్పించారు. కార్యక్రమంలో ప్రాథమిక పాఠశాల ప్రధానోపాధ్యాయుడు కిషన్, అంగన్‌వాడీ టీచర్ లక్కం సంతోష, చిన్నారుల తల్లిదండ్రులు పాల్గొన్నారు.

పౌష్టికాహారం తీసుకోవాలి


ముస్తాబాద్ : పోషణ మాసోత్సవాల్లో పాల్గొన్న అంగన్‌వాడీలు, చిన్నారుల తల్లులు

ముస్తాబాద్: పోషణ్ అభియాన్ కార్యక్రమాన్ని సద్వినియోగం చేసుకోవాలని అంగన్‌వాడీ సూపర్‌వైజర్ కళావతి అన్నారు. మండలంలోని గూడెంలో పోషణ మాసోత్సవాలను ప్రారంభించారు. గర్భిణులు, బాలింతలు, చిన్నారులకు అంగన్‌వాడీ కేంద్రాల్లో అందించే పోషకాహారం తీసుకోవాలన్నా రు. చిన్నారులకు అన్నప్రాసన చేశారు. గర్భిణులకు సీమంతం చేశారు. కార్యక్రమంలో టీచర్లు రేణుక, కిరణ్మయి, యశోద, ఏఎన్‌ఎంలు, ఆశా కార్యకర్తలు, చిన్నారుల తల్లులు పాల్గొన్నారు.

యోగాతో ఏకాగ్రత

సిరిసిల్లటౌన్: యోగాతో విద్యార్థుల్లో ఏకాగ్రత పెరుగుతుందని పతంజలి యోగా అసోసియేషన్ అధ్యక్షుడు ఎలిగేటి కృష్ణ అన్నారు. పట్టణంలోని ఇంగ్లిష్ యూని యస్ విద్యార్థులకు యోగాసన స్పోర్ట్స్ అసోసియేషన్, తపోవన యోగా కేంద్రం ఆధ్వర్యంలో ఉచిత శిక్షణ ఇచ్చి ఆయన మాట్లాడారు